

సాయంత్రం ఆరు గంటలు కావస్తోంది.

పగలల్లా భాగ్యనగర ప్రజల యాంత్రిక జీవనాన్ని చూసి చూసి విసుగెత్తి అలసటగా వాలిపోయేడు దివాకరుడు. లేత సువర్ణచ్ఛాయలోని సంధ్య వెలుగులు మూసీనదిలో పడి ప్రతిఫలిస్తున్నాయి. అది వేసవికాలం అవడంవల్ల నదిలో నీరంతగా లేదు.

ఆహార లోపంవల్ల బక్కచిక్కినప్పటికీ మాతృత్వపు మిసమిసలతో ఒక వింత అందాన్ని చిందించే పేదయింటి గర్భిణీ స్త్రీలా నల్లని బండరాళ్ల మధ్యగా చీలిపోతూ పలచగా ప్రవహిస్తున్న మూసీనదికి ఆ సంజ వెలుగులు ఒక విలక్షణమైన అందాన్ని ఆపాదిస్తున్నాయి.

పాఠశాలలకు, హైకోర్టుకు సెలవు అవడంవల్ల నయాపూల్ బ్రిడ్జిమీద ఎప్పటిలా అంత రద్దీగా లేదు. అయినప్పటికీ అవిరామంగా జనం వస్తూ పోతూనే ఉంటారా బ్రిడ్జిమీద.

# అన్నదమ్ములు

శ్రీమతి పరిమళా సోమేశ్వర్

వ్యసనాలు నాగ నృత్యంవలె మొదట ఆకర్షించినా, బలహీన మైన మనస్సులను చూడగానే బుసకొట్టి, కాటువేస్తాయి. ఆ కాటు తిన్నవారు, అన్నదమ్ములవలె జీవించిన వారైనా, చివరకు రాక్షసు లవుతారు. మంచి, చెడులు మనసులనుబట్టి ఉంటాయి గానీ, వారసత్వ సంపదలు కావుగా!

నారయ్య మెల్లిగా ఖాళీరిక్షాను తొక్కుకుంటూ హైకోర్టు దిక్కుగా వెళుతున్నాడు. నారయ్య వయస్సు యాభై అయిదు సంవత్సరాలే అయినప్పటికీ జీవితంలో సుఖాలకన్న ఎక్కువగా కష్టాలే అనుభవించినందువల్ల చూసేవారికి అరవై సంవత్సరాల వృద్ధుడులాగా కనిపిస్తాడు. అందుకే తొందర పనులమీద పోయేవాళ్ళు, ఆఫీసులకు, స్కూళ్ళకు టైముకు చేరుకోవలసిన వాళ్ళు ఎవరూ అతని సవారీ కట్టమని అడగరు. పైగా, ఎక్కువ బాడుగ కట్టే తాహతు లేనందువల్ల యజమానికి ఆరణా ఇచ్చి ఒక పాతరిక్షాను కిరాయికి తీసుకుంటాడు నారయ్య. నలగని ఇస్త్రీ మడతలు ధరించే నాగరికు లెవ్వరు అతని డొక్కురిక్షాను ఎక్కటానికి ఇష్టపడరు. నయాపూల్ బస్సుస్టాపు దగ్గిర ఒయ్యారంగా నిల్చుండే యూనివర్శిటీ విద్యార్థినులను, మెడిసిన్ చదివే విద్యార్థినులను తనే స్వయంగా వెళ్ళి "రిక్షా కావాలా, అమ్మా?" అని అడిగితే తన రిక్షావంక ఓరకంట ఒకసారి చూసి, ఆ పైన తన మాట విననట్లే ముఖం పెట్టి ఎటో చూస్తుంటారు. ఆ మురికి రిక్షాలో కూర్చుంటే మల్లెపువ్వుల్లాంటి తమ చీరలు ఎక్కడ మాసిపోతాయోనని వాళ్ళ భయం. అదీకాక తమలాటి నాజూకుమనుషులు అటువంటి రిక్షాలో కూర్చుంటే నామోషీ అని వారి అభిప్రాయం. నాలుగణా లిచ్చే దూరానికి ఎనిమిదణాలు ఇచ్చి నీటుగా ఉన్న మరో రిక్షాలో ఎక్కిపోతారు వాళ్ళంతా.

అందువల్ల ఉదయం ఆరు గంటలనుండి సాయంత్రం ఆరు గంటలవరకు రిక్షా తొక్కినాకూడా రోజుకు మూడు రూపాయలు దొరకటం బ్రహ్మాండమైపోతుంది నారయ్యకు.

ఆ రోజు అతనికి రెండు రూపాయలపైన పదహారు పైసలు వచ్చాయి. గుడుంబాకు ఆరణా, రిక్షా కిరాయికి ఆరణా పోతే ఇంక ఒక్క రూపాయ పదహారు పైసలు మిగులుతాయి. అందులోనే తను, పెళ్ళాం, కొడుకు రేపు సాయంత్రందాకా పొట్ట నింపుకోవాలి.

"అసలే తిండిలేక సస్తుంటే నీకు గుడుంబాలు తక్కువైనయ్యటరా ముదనష్టపోడా!" అంటూ తిడుతుంది తన పెళ్ళాం సీతాలు.

దానికేం తెలుసు గుడుంబాలో ఉన్న మజా? అది తన పాలిట కల్పతరువు. ఏ భోగభాగ్యాలూ ఇవ్వని సౌఖ్యాన్ని, ఆనందాన్ని దాని మత్తులో తను పొందుతాడు. పగలల్లా శ్రమకోర్చిన శరీరానికి, ఆవేదనలో మండిపోతున గుండెకు అది ఇచ్చే హాయి అంతా ఇంతా కాదు. గుడుంబాను తలుచుకోగానే నారయ్య గుండెలో హుషారు పుట్టుకువచ్చింది. గుబురుగా పెరిగిన కనుబొమల కింద ఎండిన బావుల్లా ఉన్న రెండు కళ్లలోనూ జీవరసం తొణికిసలాడింది. నరాలు ఉబ్బుకు వచ్చిన వంకర కాళ్లను ఊపుతూ, ఎండిపోయి పగుళ్ళుబారిన పాదాలను పెడల్‌మీద కిందికీ పైకీ ఆడిస్తూ హుషారుగా రిక్షా తొక్కటం మొదలెట్టేడు.

చౌరాస్తా దగ్గిరికి వచ్చేక కుడివైపు మలుపు తిరిగేడు. మెటర్నిటీ హాస్పిటల్‌ను దాటుకుని హైకోర్టు ప్రహరీ గోడలవరకు వచ్చేడు. క్రమంగా పొద్దు వాలిపోతూంది. పక్కనే ఉన్న మూసీనదిమీదుగా చల్లని గాలులు సన్నసన్నగా వచ్చి చెమటతో తడిసిఉన్న అతని శరీరాన్ని తాకి హాయి కలిగిస్తున్నాయి. అస్తమయ భాస్కరుని అంతిమ కిరణాలు హైకోర్టు గోపురాగ్రాలపై వాలి మరోమారు, ఆఖరు సారిగా నగరాన్ని నిశిత పరిశీలన చెయ్యటానికా అన్నట్లు నిలిచిపోయాయి.

గుడుంబాను గూర్చిన తీయని తలపులలో తేలిపోతున్న నారయ్య అలవాటు ప్రకారం తల తిప్పి పక్కకు చూసేడు. గంభీరంగా నిలబడిన ఆ హైకోర్టు గోడలను చూస్తుంటే ఎందుకో నారయ్య గుండెలు ఝల్లు మంటాయి. పచ్చిదొంగలను, ఖూనీకోరులను పట్టి శిక్షించే ఆ న్యాయస్థానాన్ని చూస్తూనే అతని కాళ్ళూ చేతులూ చల్లబడతాయి. తను జన్మలో ఏనాడూ దొంగతనం కాని, ఖూనీకాని చెయ్యలేదు. ఇకముందు చెయ్యబోడు కూడా. అయినప్పటికీ ఎందుకో కోర్టు అనగానే గుండెలు గుభేలుమంటాయి. తన జీవితంలోని ఒక ముఖ్యమైన ఘట్టం అందులోనే ముగుస్తుందేమోనన్న అకారణ భయం అతని నెప్పుడు వెంటాడుతూంటుంది. హైకోర్టు గోడలు దాటేవరకు అటే చూస్తూ, చివరికి సిటీ కాలేజీనికూడా దాటి ఎడంవైపుకు తిరిగి పోలీస్ క్వార్టర్స్ పక్కనే ఉన్న గల్లీలోనికి పోనిచ్చేడు రిక్షాను నారయ్య. ఆ గల్లీలో నివసిస్తున్న వందలాది దరిద్ర ప్రజలలో అతనుకూడా ఒకడు.

"ఏం ముసలోడోయ్, మంచి ఉషారుమీదుండావే! ఏంది కత?" అంటూ గల్లీమొదట్లో ఉన్న పాన్ దుకాణం వీరప్ప పలకరించేడు.

"ఏం లేదెశె" అంటూ సాగిపోయేడు నారయ్య.

ఇంటిముందు రిక్షా నిలిపి దిగేడు నారయ్య. అతను వచ్చిన చప్పుడు విని "ఎవరది?" అంటూ బయటకు వచ్చింది సీతాలు ఖంగుఖంగున దగ్గుతూ. దానిని ఆరు సంవత్సరాలుగా క్షయరోగం పట్టి పీడించుకు తింటూంది. డాక్టర్ల ఫీజు చెల్లించే తాహతు నారయ్యకు లేదు. గవర్నమెంటు హాస్పిటల్‌కి పోతే తమ మొహం చూసే నాథుడు లేదు. అందుచేత చుట్టమై చూడవచ్చిన ఆ రోగం దయ్యమై సీతాలు శరీరాన్ని పీడించసాగింది.

నారయ్య ఇంటిముందుగా ఉన్న నల్లదగ్గిర కాళ్ళూ చేతులూ కడుక్కున్నాడు. నోట్లో రెండు దోసిళ్ల నీరు పట్టి పుక్కిలించి ఉమ్మేసేడు. తలగుడ్డ తీసి ముఖం, చేతులూ తుడుచుకుంటూ చూరు తలకు తగలకుండా వంగుని లోపలకు నడిచేడు నారయ్య.

"పైసలెయ్యి?" అని అడిగింది సీతాలు. దానికి ఖంగుమంటూ తప్ప మామూలుగా మాట్లాడటం చేతకాదు. ఓ పక్క ఖళ్లు ఖళ్లన దగ్గుతూనే పేగు లూడిపోయేలా వాళ్లమీదా, వీళ్లమీదా అరుస్తూంటుంది. "నువ్వస్తమానం అట్టా గొంతు చించుకుని అరుత్తుండబట్టే నీకీ రోగం వచ్చింది" అంటాడు పదో క్లాసు చదువుతున్న దాని కొడుకు యాదయ్య.

నారయ్య రొంటిలో మడిచిపెట్టిన గుడ్డసంచిని బయటకు తీసేడు. మురికిగా, నూనెజిడ్డుగా ఉన్న ఆ సంచిలోనుండి పైసలు తీసేడు. ఒక రూపాయి ఎడంచేతి గుప్పెట్లో పెట్టుకుని కుడిచేత్తో ఆ [illegible] దాని దోసిట్లో పోసేడు.

అది పైసలు లెక్కపెట్టుకుంటూండగానే చల్లగా బయటకు జారుకున్నాడు నారయ్య. పది గజాలు నడచేడో లేదో సీతాలు గట్టిగా అరుస్తూ తనని తిట్టటం వినిపించింది అతని చెవులకు. ఇక ఏమాత్రం ఆలస్యం చెయ్యకుండా పరుగు పెడుతున్నట్లుగా నడుస్తూ మరో పది గజాల దూరంలో ఉన్న మస్తాన్ ఇంటికి చేరుకున్నాడు నారయ్య.

[illegible] అన్నివైపులనుండి వచ్చి కమ్ముకుంటున్నాయి. మస్తాన్ ఇంటిముందు అతని కొడుకు ఇస్మాయిల్, నారయ్య కొడుకు యాదయ్య ఇద్దరూ గోలీకాయ లాడుకుంటున్నారు. నారయ్యను చూసికూడా తమ గొడవలో పడి అతనిని గుర్తించనట్టే అరుస్తూ, కేకలు పెడుతూ, స్నేహపూర్వకంగా బూతులు తిట్టుకుంటూ ఆడుకోసాగేరు వాళ్ళు. నారయ్య మస్తాన్ యింటి ద్వారబంధంమీద రెండు చేతులూ వేసి చీకటిగా ఉన్న ఇంట్లోకి తల దూర్చి "రజియా బీబీ! మస్తాన్ ఏడున్నాడు?" అంటూ కేకేసేడు.

"ఎవరు? నారయ్యమామేనా? వత్తన్నాడుండు" అంటూ లోపలినుండే సమాధానం ఇచ్చింది రజియా.

కొన్ని నిమిషాలు గడిచేక నారయ్య నిల్చున్న ఎడంచేతి వైపునుండి కొన్ని వెలుగురేఖలు అటూ ఇటూ ఊగుతూ కనపడ్డాయి. క్రమంగా ఆ వెలుగు అతనివైపుగా రాసాగింది. గ్లాసు పగిలిపోయిన కిరసనాయిలుబుడ్డిని వెలిగించి, గాలికి దీపం ఆరిపోకుండా చేత అడ్డం పెట్టుకుంటూ వచ్చింది రజియా. దీపాన్ని తలుపు పక్కనే గాలి తగలకుండా కొంచెం అవతలగా పెట్టింది.

గదినంతటినీ మసక వెలుతురు వ్యాపించింది. ఆ గుడ్డివెలుగులో నాలుగైదు మట్టిపాత్రలు, ఒక చీపురు కట్ట, విరిగిన బొంత, కంబళి గదిని రెండు భాగాలుగా చీలుస్తున్న కొబ్బరితాడుమీద వేలాడుతున్న గళ్ళలుంగీ, ఒక పాతచీర, మాసిపోయిన ఖాకీ నిక్కరు, నల్లరంగు పొట్టిచేతులచొక్కా అన్నీ అస్పష్టంగా కనపడినాయి నారయ్యకు.

## ఏజంట్లు కావలెను

ఆర్టు సిల్కు చీరెలు, టెరిలిన్ షర్టు మరియు పాంటు ముక్కలు, స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు వగైరాలకు ఆర్డర్లు సేకరించుటకు నెలకు రు. 500/-ల మీద లేక ఆకర్షణీయమైన కమిషను మీద ఇండియా అంతటా ఏజంట్లు కావలెను. ఉచిత షరతులకు, పూర్తి నిడివి శాంపిలకు వ్రాయండి!


**Arvind Agencies (APW-44)**
**P. O. Box 1408, Delhi-6.**

## తెల్లమచ్చలు


మేము గొప్పగా చెప్పుకొనడం లేదు. మా ఆయుర్వేద మందు "శ్వేత మోచన్" 3 రోజులలో రంగును మార్చి కొద్ది రోజులలో తెల్లమచ్చలను తొలగించును. వేలాది మందీ ప్రశంసించారు. ప్రచారానికి ఒక బుడ్డి మందు ఉచితంగా పంపుతాము.

**INDRA AYURVED BHAVAN (A),**
**P. O. Katrisarai (Gaya).**

## చౌకగా శ్రేష్టమైన ట్రాన్సిస్టరు



రు. 70/— మాత్రమే.
1 బాండ్, మీడియం వేవ్ ట్రాన్సిస్టరు, క్లియర్‌టోన్—ఆటోమాటిక్ ...



రు. 155/— మాత్రమే.
3 బాండ్ ఆల్ వరల్డు ట్రాన్సిస్టర్ పొందిన వరల్డు వాయిస్ పోర్టబుల్. స్థానిక పన్నులు, లైసెన్సు రుసుము అదనము.
ప్రతి గ్రామానికి పట్టణానికి పంపుతాము!

**GENERAL ELECTRONICS,**
**212, Lajpat Rai Market,**
**DELHI-6.**

నోటు:—ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలెను.


"నమాజ్ చెయ్యనీకి పోయిండు. కూకో" అంది రజియా.

నారయ్య గుమ్మం బయటనే ఉన్న మెట్టుమీద చతికిలపడ్డాడు.

"చా తాగుతావా?" లోపలికి నడుస్తూ అడిగింది రజియా.

"ఊఁ. ఇయ్యి" అన్నాడు బయటకు చూస్తూ నారయ్య.

క్రమంగా చీకట్లు దట్టమౌతున్నాయి. ఇప్పుడు నిశాకాంత నల్లని నలభయ్యో నంబరు నూలుచీర కట్టుకున్న పల్లెపడుచులా ఉంది. అంత చీకట్లోనూ కళ్లు నిక్కబొడుచుకుని ఇంకా ఆడుతూనే ఉన్నారు కుర్రాళ్లిద్దరూ.

ఆ వీథిలో పేరుకు ఎలక్ట్రిక్ స్తంభాలైతే ఉన్నాయి కాని అందులో ఒక్క దానికికూడా బల్బు లేదు. ఇళ్లల్లోని కిరసనాయిలు దీపాలు చిందించే వెలుగు రేఖలలో కొన్ని ఆ ఇళ్లల్లో ప్రళయతాండవం చేస్తున్న దారిద్ర్యాన్ని భరించలేకనా అన్నట్టు తప్పించుకుని పారిపోయి బయటకు వచ్చేశాయి. ఆ వెలుగురేఖల సాయంతో కుర్రాళ్లిద్దరు తమ ఆటలు సాగిస్తున్నారు.

కొన్ని నిమిషాలు గడిచిన తరవాత చిలుంపట్టిన ఇత్తడిగ్లాసులో వేడి చా పోసుకుని కాలకుండా చీర కొంగుతో పట్టుకుని వచ్చింది రజియా. నారయ్య ఆ గ్లాసును తీసుకుని పైపంచతో పట్టుకుని ఆబగా తాగసాగేడు టీని.

"ఈడేం సేసిండో సూసేవా, మావా?" అన్నది రజియా.

"ఎవుడు?" పరధ్యానంగా అన్నాడు నారయ్య.

"ఇంకెవురు? ఇస్మాయిల్‌బాబు. ఇయ్యాళ మద్దినేళ కూరగాయలమ్మే కరిముద్దీన్‌తో కొట్లాటపెట్టుకున్నాడు. ఆళ్లూ ఈళ్లూ సద్దిచెప్పబట్టి సరిపోయింది. నేకపోతే ఎన్ని దెబ్బలు తినేవాడో. ఈడు బయటకు పోయిం డంటే సాలు నా గుండెలో పేణాలుండవనుకో. ఎవుడి తోనో ఒకడితో కయ్యం బెట్టుకోందే నిదరరాదు ఈడికి." నిట్టూరుస్తూ అంది రజియా.

"ఊరికే యీడు మాత్తరం ఎందుకు తగూలోకి దిగుతాడే? ఆళ్లెవ్వైనా అంటే మీదకు పోతాడు. సిన్నప్పట్నుండి ఆడి సొబావికం నాకు తెలుసుగందా. ఆడి మనసెంతో మెత్తన. పైకిమాత్తరం అట్ట కనిపిత్తాడు." టీగ్లాసు ఖాళీచేసి తలుపువక్కనే పెట్టేడు నారయ్య.

"నీ కంటే ఎరికగాబట్టి సరిపోయింది. అందరు అట్ట అనుకోవద్దా?" దిగులుగా అంది రజియా.

ఇంతలో మస్తాన్ మసీదునుండి తిరిగివచ్చేడు. వస్తూనే ఆడుకుంటున్న కుర్రాళ్లిద్దరిని చూసి "ఇంత సీకటడ్డాక ఇంకేమాటల్రా గాడిదకొడకల్లారా! పొండి పొండి" అంటూ రంకె వేసేడు. దాంతో హడలిపోయి ఎవరి గోలీలు వాళ్ళు తీసేసుకున్నారు ఇస్మాయిల్, యాదయ్యా.

"ఒరేయ్, యాదిగా! అట్టనే పోయి రామయ్యగోరికి ఆ రివ్వా యిచ్చిరా" అంటూ కొడుకు చేతిలో అణా పెట్టేడు నారయ్య.

"నువ్వుకూడా పోరా ఆడెంట" అన్నాడు మస్తాన్ ఇస్మాయిల్‌తో.

కుర్రాళ్లిద్దరూ గంతు లేసుకుంటూ నారయ్య ఇంటివైపుగా పరుగెత్తేరు. వీళ్లిద్దరూ గౌలిగుడా చమన్ దగ్గిర ఉన్న హైస్కూల్లో ప్రభుత్వ వేతనం మీద ఐదో తరగతి చదువుతున్నారు. ఇద్దరు ఇంచు మించు సమవయస్కులే. దాదాపు పదహారు, పదిహేడు సంవత్సరాలుంటాయి వాళ్లకు.

దారిలో యాదయ్య, "ఒరేయ్, ఇస్మాయిల్! మా బాబు మనల్ని గాడిదకొడుకులు అని తిట్టేడు గందా. అంటే మన బాబులిద్దరు గాడిదలన్నట్టు లెఖ్ఖ!" అన్నాడు.

దాంతో ఇద్దరూ పొర్లి పొర్లి నవ్వుకున్నారు కడుపులు నొచ్చేదాకా.

పిల్లలు పోయేక నారయ్య లేచి "ఇంక పోదామా?" అన్నాడు.

"పద" అన్నాడు మస్తాన్.

ఇద్దరూ వడివడిగా అడుగులు వేస్తూ చీకటి సందులగుండా నడిచి కల్లుపాక వైపుకు వెళ్లేరు.

* * *

నారయ్య, మస్తాన్ హైదరాబాద్‌కి యిరవై మైళ్ల దూరంలో ఉన్న ఒక చిన్న గ్రామానికి చెందిన వారు. పొట్టకూటి కోసం ఉన్న ఊరు వదిలి పన్నెండేళ్ల క్రితమే హైదరాబాద్ వచ్చేసేరు. అప్పటినుండి రిక్షా తొక్కటం నేర్చుకుని ఆ వృత్తిమీదే జీవిస్తున్నారు.

మస్తాన్, నారయ్య పక్కపక్క ఇళ్లలోనే పుట్టి పెరగటంవల్ల చిన్నప్పటినుండి ఎంతో స్నేహంగా ఉండేవాళ్లు. ఆ తరవాత పెళ్లి, సంసారబాధ్యతలు వచ్చినప్పటికీ వారిరువురి స్నేహం మాత్రం చెక్కు చెదరకుండా అలాగే నిలిచిఉంది. ఆఖరికి హైదరాబాద్ వచ్చేప్పుడుకూడా ఇద్దరూ కలిసి ఆలోచించుకుని ఒక నిర్ణయానికి వచ్చి, సంసారాన్నంతటిని పట్నం తీసుకు వచ్చేరు. మస్తాన్, నారయ్య ప్రాణస్నేహితులే అయినప్ప టికీ, వారిరువురివీ విరుద్ధ ప్రకృతులు. నారయ్య సత్తెకాలపు మనిషి. నల్లనివన్నీ నీళ్లు, తెల్లనివన్నీ పాలు అని నమ్మే అమాయికుడు. ఆవేశానికీ, అతనికీ ఆమడ దూరం. మస్తాన్‌ది ఉడుకురక్తం. కాస్త కోపం వస్తేచాలు ఖస్సుమంటూ లేస్తాడు ఎవరిమీదైనా సరే. కాని అతని మనసు మాత్రం వెన్నపూస. పొంగుతున్న పాలలో నీళ్లు చిలకరించగానే చప్పున అణిగిపోయినట్లు ఒక చల్లని మాట, ఒక చిన్న అనునయవాక్యం చాలు—అతని కోపం చల్లారటానికి. కాని ఖర్మంచాలి ఎదటి వ్యక్తికూడా ఎదురుతిరిగేడో వాడి రక్తం కళ్లజూస్తాడు మస్తాన్. అలాటి పరిస్థితి రాకుండా ఎప్పటికప్పుడు అడ్డుపడుతుంటాడు నారయ్య.

హైదరాబాద్ వచ్చిన దగ్గిరనుండి మొలలో ఒక బాకు పెట్టుకుని తిరగటం మొదలెట్టాడు మస్తాన్. మొట్టమొదటిసారిగా దాన్ని చూసినప్పుడు నారయ్య హడలిపోయేడు. "అదేట్రా! ఎవర్ని సంపనీకి తెచ్చేవ్ అది?" అని అడిగేడు వణికిపోతూ.

పకపక నవ్వేడు మస్తాన్. "ఎవర్ని సంపనీకి కాదురా, పిచ్చోడా! ఎవురూ మనల్ని సంపకుండా రచ్చించుకోన టానికిరా ఈ కత్తి! మనసుంటోళ్లు ఇట్టాంటి పెద్ద పెద్ద పట్నాల్లో బతకాలంటే ఈ కత్తి ఉండాల. లేకపోతే లాబం లేదు" అన్నాడు.

మస్తాన్ మాటల్లో పూర్తిగా కాకపోయినా కొంత వరకన్నా నిజమున్నదని ఆ తరవాత అనుభవపూర్వకంగా తెలుసుకున్నాడు నారయ్య. తోటి రిక్షావాళ్ళు కొందరు తనమీద అకారణంగా విరుచుకుపడుతుంటే ఆ కత్తి చూపే తనని మస్తాన్ రక్షించేడు నాలుగైదు సార్లు.

మస్తాన్ పేరుకు మహమ్మదీయుడే అయినప్పటికీ పుట్టి పెరిగింది హిందువుల మధ్యనవటంవల్ల అతనికి ఉర్దూ రాదు. పల్లెటూళ్ళలో ఉండే చాలామంది మహమ్మదీయుల లాగానే ఆతనుకూడా తెలుగునే మాతృభాషగా చేసుకున్నాడు. కట్టూ, బొట్టూ, మాటా పలుకూ ఏమైనప్పటికీ తమ మతాన్ని మాత్రం ఎక్కడున్నా మరిచిపోరు మహమ్మదీయులు. రోజుకు మూడు సార్లు తప్పకుండా నమాజ్ చేస్తాడు మస్తాన్. రంజాన్ పండగ ముందు నెల రోజులూ అతని ఇంట్లోనివారంతా ఉపవాసం ఉంటారు. పీర్ల పండగ వచ్చిందంటే మస్తాన్ లేనిదే సంబరమే లేదు.

* * *

ఆ రోజు ఉన్నట్టుండి హఠాత్తుగా వర్షం కురిసింది సాయంత్రం నాలుగు గంటలవేళ. కాలిన పెనం మీద నీళ్ళు పడ్డట్టు సూటపదమూడు డిగ్రీల ఉష్ణోగ్రతకు అలవాటుపడ్డ భాగ్యనగర ప్రజలు అమాంతంగా వచ్చిపడ్డ వర్షానికి తుకతుక ఉడికి పోయేరు. వర్షంవల్ల హాయి కలగకపోగా శరీరంనుండి ఆవిర్లు బయటకు వచ్చి చిటచిటమనిపిస్తూంది. దానితో మనసులుకూడా చికాగ్గా, ఏం చెయ్యటానికి పాలు పోనట్టున్నాయి.

సాయంత్రం నాలుగు గంటలయింది. అప్పుడే వర్షం వెలిసింది. శరీరం జిడ్డుగా, చిదరగా ఉన్నప్పటికీ ఆ రోజు ఇంటికి వెళుతున్న నారయ్యకు గుండెలో ఆనందోద్రేకాలు పొంగి పొర్లుతున్నాయి. ఆ రోజు అతను ఎనిమిది రూపాయలు సంపాదించేడు. ఎనిమిది రూపాయలు! తన జన్మలో యింత మొత్తం ఏ ఒకటి రెండు సార్లో కళ్లజూసే డంతే. ఏమైనాసరే ఇవాళ మూడు కాయలు పట్టించి మస్తాన్‌తో "చిత్తు, పట్టా" ఆట ఆడదామనుకున్నాడు నారయ్య.

ఆలోచనల్లో తేలిపోతూ హుషారుగా ఖాళీరిక్షా తొక్కుతున్న నారయ్య అలవాటు ప్రకారం నయాపూల్ బ్రిడ్జిమీదుగా విక్టోరియా హాస్పిటల్, హైకోర్టు, సిటీ కాలేజీ అన్నీ దాటుకుంటూ పోతున్నాడు. సందు మలుపు తిరగబోతుండగా రోజులా తను హైకోర్టు వంక చూడలేదన్న విషయం జ్ఞప్తికి వచ్చిం దతనికి. రోజూ అలవాటుగా చేసే పని, అదెంత చిన్నదైనా, అర్థహీనమైనదైనాసరే,చెయ్యకపోతే మనసులో ఏమిటో వెలితిగా ఉంటుంది. సందు మలుపు తిరుగుతున్న నారయ్య మనసు ఒక్కసారిగా కలుక్కుమంది. ఏదో అపశకునం జరగబోతున్నట్లు భావించి భీతిల్లిపోయేడు కొన్ని క్షణాలపాటు. కాని వెంటనే ఎనిమిది రూపాయలు దొరికేయున్న సంబరంలో పడి ఆ విషయమే మరిచి పోయేడు.

నారయ్య కారోజు ప్రపంచమంతా పంచరంగులలో కనపడుతూంది. ఆఖరికి తను తొక్కుతున్న రిక్షాను కూడా రిక్షాగాకాక తనని స్వర్గలోకానికి తీసుకుపోయే పుష్పకవిమానంలా భావించుకున్నాడు ఆ రోజు.

ఇంటికి పోగానే ఆరోజు రిక్షా కిరాయికి, గుడుంబా, "చిత్తు, పట్టా" ఆట మొదలైన తన ఖర్చులకు మూడున్నర తీసుకుని మిగిలిన నాలుగు రూపాయలు సీతాలు దోసిట్లో పోసేడు నారయ్య హీరోలాగా. అంత డబ్బు కళ్లజూసేసరికి సీతాలు కళ్ళు మిలమిల మెరిసినాయి ఆనందంతో.

క్షయరోగంతో శుష్కించిపోయిన దాని సన్నని ముఖంలో సంతృప్తి రేఖలు తళుక్కుమంటూ వెలిగాయి. దాని చేతిలో డబ్బులు పోసి మామూలు ప్రకారం బయటకు వెళ్లబోతున్న మొగుణ్ణి, "జర్రన్ని చా నీళ్ళు తాగిపోరాదట్రా, ముసలోడా!" అంటూ ముద్దుగా ఆపింది సీతాలు.

"పిచ్చిముండ! ఏదొచ్చినా పట్టలేదు" అని తనలో తనే నవ్వుకున్నాడు నారయ్య.

సీతాలు చా చెయ్యటానికి వెళ్ళగానే చవుడు రాలుతున్న గోడకు చేరగిలబడి బీడీ వెలిగించి పొగ పీలుస్తూ కూర్చున్నాడు నారయ్య. ఈ రోజెందుకో వాడికి మధురమైన ఆలోచనలు వస్తున్నాయి. నూనూగు మీసాల నూత్నయౌవనప్రాయంలో సీతాలు తన పక్కలో చేరి అందించిన స్వర్గసౌఖ్యాల నొకమారు నెమరువేసుకున్నాడు. సీతాలు పడుచుగా ఉండగా కూడా ఏమంత అందంగా ఉండేదికాదు. అయినా ఉరకలువేసే యౌవనానికి అందచందాలతో నిమిత్తమే ముంది? ఆనాడు తనలో కల్లం లేకుండా పరుగులు పెట్టిన కాంక్షలకు, తాను పొందిన శారీరక సుఖాలకు నిదర్శనమా అన్నట్టు పుట్టేడు యాదయ్య. పెళ్లయిన మూడేళ్ళ తరవాత అంతే. అప్పటినుండి జీవితంలోని చేదునిజాలు ఒక్కటొక్కటిగా నిలువుకాళ్ళమీద నిలబడి తనని సవాల్ చేస్తూ వచ్చాయి. ఆ తరవాత జీవితమంతా యాంత్రికంగా, ఆపైన దుర్భరంగా కూడా గడిచింది. సీతాలుకు క్షయరోగం దాపురించటంతో తన ఆంతర్యం అట్టడుగున మిగిలిపోయిన కొద్దిపాటి కోరికలుకూడా ఇంకిపోయాయి.

"ఏందిరోయ్ కూకుండే నిదరోతున్నావ్? లెగు, లెగు!" ఖంగుమన్న సీతాలు కంఠం విని కలలోనుండి మేల్కొన్నాడు నారయ్య.

అదిచ్చిన వేడి చాని మౌనంగా తాగేసేడు. ఖాళీగ్లాసును దాని కిచ్చేస్తూ ఎన్నాళ్ళ తరవాతో దాని ముఖంలోకి పరిశీలనగా చూసేడు. నవనవలాడే వంగపండు లాంటి ఆనాటి పెదాలని ఎండిన ముళ్ళకాడలా ఉన్న ఈ పెదాల్లో చూసుకుందామని తనకు తెలియకుండానే ప్రయత్నించేడు ఒక్క క్షణం.

"ఏందిరా లబ్బ సూస్తావ్?" విసుగ్గా అంది సీతాలు.

దాని శరీరమే కాదు, మనసుకూడా ఎండిపోయింది.

"ఏం లేదే. ఏదో యాదికొస్తేనూ. . ." తనలోతాను గొణుక్కుంటున్నట్టుగా అన్నాడు నారయ్య. చొక్కాజేబులోనుండి బీడీ తీసి వెలిగించి నోట్లో పెట్టుకుంటూ బయటకు నడిచేడు.

మళ్ళీ ఆకాశం మేఘావృతమై ఉంది. ఏ క్షణాన ప్రపంచంమీద విరుచుకుపడదామా అని కాచుకుకూచున్న దోపిడీదారులా నీటిబరువుతో బరువుగా ఉన్న మేఘాలన్నీ దట్టంగా గుమిగూడుకుని ఉన్నాయి. ఏదో ఒక భయంకరమైన సన్నివేశాన్ని ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉన్నట్టు చెట్లఆకులుకూడా కదలిక అనేది లేకుండా అట్టే నిలుచుండిపోయాయి. ఇల్లు వదిలి వచ్చిన నారయ్య మెదడులో రెండేరెండు ఆలోచనలు మెదులుతున్నాయి. ఒకటి, మూడు కాయల గుడుంబా; రెండవది, చిత్తు, పట్టా ఆట. రోజూ మస్తాన్ ఎంత లేదన్నా ఆ ఆటలో మూడు రూపాయలదాకా సంపాదిస్తాడు. కాని ఎంత వచ్చినా వాడి తాగుడికే సరిపోతుంది. చిత్తు, పట్టా ఆడేటప్పుడు మస్తాన్ నాణెప్పై రెండు వేళ్ళసందునా గట్టిగా పెట్టి ఎటువాటు ఉన్నదాని ప్రకారం తన కనుకూలంగా వేస్తుంటాడనీ, అందుకే వాడు ఓడిపోవటం అంటూ ఉండదనీ అందరూ అంటారు. వాడిలా మోసం చేస్తున్నాడని ఒకసారి, రెండుసార్లు మస్తాన్‌ని తన్నటానికి కొందరు సిద్ధమయ్యారుగాని, వాడి ధాటికి తట్టుకోలేక ☞



## గాంధీజీ సూక్తులు

వృక్షగీత

"వృక్షంనుంచి పాఠం నేర్చుకో" అనే సుద్దిని సదా మననంచేసుకోవటం మంచిది. సూర్యుని వేడిసంతటినీ తానే భరించి మనకు చల్లని నీడ నిస్తుంది చెట్టు. మనం చేస్తున్నదేమిటి?

(ఇది గాంధీజీ శతజయంతి సంవత్సరం)

వాయిదాలమీద ట్రాన్సిస్టర్ !



ప్రపంచ ప్రసిద్ధమైన 'నేషనల్ డీలక్స్' 3 బాండ్స్ అఖిల ప్రపంచ ట్రాన్సిస్టర్ ఇప్పుడు ఇండియాలో కూడ రు. 10/—ల నెలసరి వాయిదాల మీద లభిస్తున్నది. ప్రతి పల్లెకు బస్తీకి పంపవచ్చును. వ్రాయండి.

**GIFT HOUSE,**
P.B. 1451, (WAPV) DELHI-6.

తెల్ల వెంట్రుక లుండవు


పోగొట్టడం నాకు కష్టం లేదు. "Palitari" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెలవానిని నల్లగా మార్చును. ఆటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపక శక్తిని, కంటి చూపును వృద్ధి కలుగచేయును. లాభం పొందినవారు 1000 మంది పైగా నాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/—

**Sri Krishna Chandra Vaidya**
**(A.V.H.) P.O. Katrisarai (Gaya)**

ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో మహిళలు

ఆరోగ్య సౌభాగ్యములకు ఆధారపడునది లోధ్ర

66 సంవత్సరముల పైగా ప్రసిద్ధినొందినది




కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14

ఏజెంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ - సికింద్రాబాదు - మధుర -
బరహంపురం - బెంగుళూరు

ముడిచి పారిపోయేరు వాళ్ళంతా. నారయ్యకు ఎప్పుడూ ఆ ఆట ఆడాలని మనస్సుగా ఉంటుంది కాని, తన దగ్గిర పైసా లెప్పుడూ ఉండవు. అందుచేత ఆడాలన్న కోరికను మనసులోనే అణిచేసుకుని మిగతావాళ్ళంతా ఆడుతూంటే చూస్తూ కూర్చుంటాడు. ఈరోజెలాగైనా డబ్బులాట ఆడాలని గట్టిగా తీర్మానించుకున్నాడు నారయ్య.

రోజూలానే ఆనాడుకూడా మస్తాన్‌తో కలిసి కల్లుపాకకు బయల్దేరేడు నారయ్య. దారిమధ్యలోనే పెద్దపెద్ద చినుకులు పడడంవల్ల పైపంచలు తీసి నెత్తిన వేసుకుని పరుగుతీసేరు మిత్రులిద్దరూ. వాళ్ళు పాకదగ్గరకు చేరుకునేసరికి వర్షం చాలా పెద్దదయింది. ఫెళఫెళమంటున్న ఉరుముల ధాటికి తట్టుకోలేక ఆకాశ కాంత హృదయం బ్రద్దలౌతూందాఅన్నట్టు ఉన్నట్టుండి నర్తిస్తూ తేస్తున్నాయి మెరుపులు వంకరటింకరగా.

బయట ఇలా ప్రకృతి విలయతాండవం చేస్తుంటే కల్లుపాకలో కూర్చుని తమలోని విచిత్రమైన విశృంఖల లాలసను తృప్తిపరుచుకుంటున్నారు వందలాది శ్రమజీవులు. కాళీనాలిమీద బ్రతికే ఆడా మగా జనం గుడుంబాతో తమ గుండెలను వెచ్చబరుచుకుంటూ, ఆ పైన ఓపికనుబట్టి నవ్వుతూ, ఏడుస్తూ, తిట్టుకుంటూ, కొట్టుకుంటూ, నేలమీదపడి పొర్లుతూ, హాయిగా, దిగులుగా, ఉత్సాహంగా, వికృతంగా ప్రవర్తిస్తున్నారు.

తడిసిన శరీరాలతో అక్కడకు వచ్చిన మస్తాన్, నారయ్యల గుండెల్లో వెచ్చని గుడుంబా వాసనలు ఉత్సాహాన్ని నింపినాయి. "ఆరు కాయలు పట్రారా, నరిసింలూ!" ఎప్పుడూ లేనంత ఉత్సాహంగా కేకపెట్టేడు నారయ్య.

"ఏందిరోయ్ కత?" అన్నట్టు వాడివంక చిత్రంగా చూసేడు మస్తాన్.

"ఇయ్యాళ ఎనిమిది రూపాయలొచ్చినయ్." సగం నెరిసిన మీసాలమధ్య ముసిముసి నవ్వులు నవ్వుతూ అన్నాడు నారయ్య.

"అట్ట సెప్పు." "మస్తాన్‌కూడా గుబురుగా పెరిగిన గడ్డంలోనుండి నవ్వుతూ అన్నాడు.

నరిసింలు తెచ్చిన గుడుంబాలో చెరి రెండు కాయలు పట్టించేసేరు. అప్పటికే నారయ్యకు మత్తులో కూడిన హుషారొచ్చింది. ఎప్పుడూ లేని మహోద్రేకమేదో వాడి నావరించి నెట్టివాణ్ణి చేసేస్తూంది. కాని మస్తాన్‌కి ఆ రెండు కాయలు ఒక లెఖ్ఖలోకి రాదు. నాలుగు కాయలుకూడా అనాయాసంగా పీల్చేసి మామూలు మనిషిలా ఉండగలడు మస్తాన్.

"ఆడేద్దామా?" అన్నాడు నారయ్య ఎఱ్ఱబారిన కళ్లతో మిత్రునివంక చూస్తూ.

ఒక మహోద్రేకంతో వాడి శరీరము, మనస్సుకూడా ఊగిపోతున్నాయి.

"ముసలోడు మంచి ఉషారుమీదుండాడే" అంటూ మూడో కాయ పీల్చేసి, మాసిన సిల్కులాల్చీలోనుండి పావలా కాసును బయటకు తీసేడు మస్తాన్.

"నరిసింలూ! మరో రెండు కాయలు పట్రా" అంటూ కేకేసేడు. పావలాకాసును రెండు వేళ్ళమధ్య నిలిపి నారయ్యవంక చూసేడు.

"దెబ్బకు ఆరణా!" నాణెంవంకే తీవ్రంగా చూస్తూ అన్నాడు నారయ్య.

వాడి బుర్రలో ఏవేవో ఆలోచనలు గిరగిర తిరుగుతున్నాయి.

"ఊఁ సెప్పు" అన్నాడు మస్తాన్ నరిసింలు తెచ్చిన కాయల్లో ఒకదాన్ని సగం తాగేసి.

"సిత్తు" అన్నాడు నారయ్య.

మస్తాన్ కుడిచేతి బొటనవేలుమీద పావలాకాసును పెట్టి పైకెగరవేసేడు. అది గిరగిర తిరుగుతూ చిప్పునేలవి తటాలున కిందపడింది. మూడు సింహాలు విజయగర్వంతో నవ్వాయి. నారయ్య కళ్ళు మిలమిలా మెరిశాయి. మస్తాన్ జేబులోనుండి ఎనిమిదణాలు తీసి నారయ్యవైపుకు నిర్లక్ష్యంగా విసిరేసేడు. మళ్ళీ వేళ్ళ సందున పావలాకాసును పెట్టి నారయ్య వంక చూసేడు.

"ఈసారికూడా సిత్తే" అన్నాడు తలఊపుతూ నారయ్య.

మళ్ళీ మూడు సింహాలు నారయ్యవంక ప్రేమగా చూస్తూ నిలబడ్డాయి.

నెరిసిన మీసాలమధ్య గర్వంగా నవ్వుకున్నాడు నారయ్య. అయిదు నిమిషాల్లో ఒక్క రూపాయి వచ్చేసరికి వాడి శరీరం పులకించిపోయింది సంతోషంతో.

మస్తాన్ ముఖం కొద్దిగా చిన్నబోయింది. కాని వెంటనే సర్దుకుని మరో ఎనిమిదణాలు నారయ్యవైపు విసిరేడు.

అలా అరగంట అయేసరికి నారయ్య ఆరు రూపాయలు సంపాదించేడు. అప్పటికి మస్తాన్ అయిదు కాయలు, నారయ్య మూడుకాయలు పట్టించేరు. ఆటాడుతున్నంతసేపూ ఒక తీవ్రమైన జిగీష ఇద్దరిలోనూ బుసలు కొట్టసాగింది.

నారయ్యలోని ధనలాలస నేయినాలుకలు సాచి విస్తరిల్లింది. 'ఇంకా ఆడాలి, ఇంకా సంపాదించాలి!' అన్న తహతహ వాడిలో మొదలుసాగింది. వాడిలో అంతర్గతంగా ఉన్న పాశవిక శక్తులేవో మెల్లగా పడగవిప్పుకోసాగాయి.

ఇక మస్తాన్ స్థితి అంతకంటే అధ్వాన్నంగా ఉంది. ఈ చిత్తు, పట్టా ఆటలో ఎప్పుడూ ఓటమి నెరగని వీరుడు మస్తాన్. చతుర్విధోపాయల్లో దేన్నైనా, అవసరముంటే నాలుగుకూడా ఉపయోగించి ఎదటివాడిని పల్టీ కొట్టించటంలో వాడు సిద్ధహస్తుడు. మొదట మూడు రూపాయలవరకు కూడా "పోన్లే, మన నారిగాడేగా. తీసుకోనీ" అనుకుని సరిపెట్టుకున్నాడు. కాని రానురానూ ఆటలన్నీ వాడి వైపుకే మొగ్గుతూండేసరికి నారయ్య అదృష్టానికి ఆశ్చర్యం తన దురదృష్టానికి దుఃఖం రెండూ కలగసాగాయి అతనికి. తన దగ్గిర ఉన్న ఆరు రూపాయలూ నారయ్య కొట్టేసేడు. ఆ టమధ్యలో లేవటం తనవంటి శూరుడికి తగిన విషయం కాదు. మళ్ళీ ఆడి ఓడిపోతే అప్పు పెట్టక తప్పదు.

ఇవ్వాళ నారిగాడు లేచిన వేళ మంచిది. అందుకే వాడు పట్టిందల్లా బంగారమౌతూంది. వాడి అదృష్టాన్ని చెరిపివేయాలంటే ఉన్న దొక్కటే మార్గం... న్యాయం, ధర్మం మనిషి చెప్పినట్టు వినని మొరాయిస్తే యిక మిగిలిం దొకటే అక్రమ మార్గం!

ఈసారి పావలా కాసును తీసి రెండు వేళ్ళ మధ్య గోటుగా పెట్టేడు మస్తాన్, అవసరాన్నిబట్టి సవరించుకుందామనే ఉద్దేశ్యంతో. మూడు కాయల మత్తులో

ఉన్న నారయ్యకు దృష్టి సంపాదించి ఉంటుందని అతని ఉద్దేశ్యం.

కాని నారయ్యలో తీవ్రంగా విజృంభిస్తున్న ధనలాలస ముందు గుణజాలమంతా నశించిపోతూంది. 'పట్టా' అన్నాడు తీవ్రంగా నాణెంవంకే చూస్తూ.

మస్తాన్ అతి చులాగ్గా నాణెన్ని మార్చటం నారయ్య దృష్టిలో పడనే పడింది. ఛంగున పావలాకాసు పైకెగరటం, నారయ్య పిడికిలి బిగించి ఠకీమని మస్తాన్ చేతిమీద కొట్టటం ఒకేసారి జరిగాయి.

“ఏందిరా నా కళ్లే కప్పాలని సూత్తున్నావా?” రంకె వేసేడు నారయ్య.

అసలే పరాజయభావంవల్ల కలిగిన అవమానంతో కుతకుత ఉడికిపోతున్న మస్తాన్ శరీరంలోని ఉష్ణరక్తం నారయ్య చేతిదెబ్బతో చివ్వున పైకి లేచింది ఆవిరు గక్కుతూ.

“ఏందిరా వాగుతున్నావ్?” అంటూ నారయ్య దవడమీద లాగి కొట్టేడు నిలువునా వణికిపోతూ మస్తాన్.

ఆ తరవాత కథ మామూలే! ఇద్దరూ జంతువుల్లా ఒకరిపై ఒకరు కలియబడ్డారు. కొట్టుకున్నారు. తిట్టుకున్నారు. రక్కుకున్నారు. నానావిధాలుగా హింసించుకున్నారు. నిరంతర మద్యపానంవల్లను, ఎడతెరిపి లేకుండా వరసగా పన్నెండేళ్లనుండి రిక్షాలు లాగటంవల్లను వాళ్లిద్దరి శరీరాల్లోనూ దారుఢ్యం క్షీణించిపోయింది. అయినప్పటికీ గుడుంబా ఇచ్చిన తాత్కాలికోద్రేకంతో, స్వార్థం తెచ్చిపెట్టిన పాశవిక శక్తితో ఇద్దరు హోరాహోరి పోట్లాడుకోసాగేరు.

ఆ పోట్లాట ఉచ్చస్థాయిని చేరుకునేసరికి మస్తాన్ మొలలోనుండి బాకును బయటకు తీసేడు.

తళతళ మెరుస్తున్న బాకును చూసేసరికి నారయ్య కళ్లు బైర్లు కమ్మాయి. అతని గుండె ఝల్లుమంది. సర్వశక్తులూ కూడదీసుకుని ఆఖరుసారిగా మస్తాన్ గుండెమీద బలంగా గుద్దేడు.

మస్తాన్ నోటివెంబడి రక్తం కారటం, అందరూ వచ్చి ఆపుచేసేలోగానే మస్తాన్ చేతిలోని బాకు నారయ్య గుండెలోకి దిగటం ఇంచుమించు ఒకేసారి జరిగిపోయాయి.

ఏ బాకును మొట్టమొదటిసారిగా చూసినప్పుడు నారయ్య వణికిపోయేడో, ఏ బాకు అతనిని అనేకసార్లు దెబ్బలనుండి, ప్రాణాపాయంనుండికూడా కాపాడిందో ఆ బాకే సూటిగా వచ్చి అతని గుండెను తాకేసరికి “అమ్మా!” అని వికృతంగా, భయానకంగా అరిచి కింద పడిపోయేడు. మరికొద్ది క్షణాల్లోనే నారయ్య ప్రాణాలు పంచభూతాల్లో కలిసిపోయాయి.

మృత్యుగృహప్రాంగణంలోకి అడుగిడుతూ నారయ్య చేసిన ఆర్తనాదం చెవుల పడేసరికి, అంతవరకు మస్తాన్ మెదడును, మనస్సుని రెంటిని ఆవరించిన మత్తు ఒక్కసారిగా విడిపోయింది. ఏంచేసేడు తను? ఏంచేసేడు? నారయ్యను, తనతోపాటు పుట్టి, తనతో కలిసి తిని, తనలో ఆడుకుని, తనతోపాటు కష్టసుఖాలు పంచుకుని, తనని నీడలా అంటిపెట్టుకు తిరిగిన నారిగాడిని చంపేసేడు తను!

రక్తప్రవాహంలో పడిఉన్న మిత్రుని మృతదేహాన్ని చూస్తూనే వెర్రి కేకపెట్టి పారిపోయేడు అక్కడ నుండి. మస్తాన్ పారిపోయింది పోలీసులు పట్టుకుంటారన్న భయంతో కాదు. తనలో తనకు తెలియకుండానే దాగిఉన్న వికృతమైన మనస్తత్వాన్ని, పాశవిక ప్రవృత్తిని చూసి ఝడుసుకుని వెర్రిగా కేకలు పెడుతూ పరుగు తీసేడు మస్తాన్.

ప్రకృతికాంత వికటాట్టహాసంతో ప్రాంగణమంతా దద్దరిల్లిపోయింది.


* * *

తెల్లవారేసరికి ఈ వార్త చుట్టుపక్కల వారందరి చెవులోనూ పడింది. కొట్లాటలు, ఖూనీలు ఆ ప్రాంతంలో అతి సామాన్యంగా జరిగే విషయాలే. కాని, మస్తాన్ నారయ్యను చంపేడన్న వార్త వారిరువురి స్నేహంగురించి తెలిసినవాళ్లందరినీ దిగ్భ్రాంతులను చేసింది. రష్యావారు మొదటిసారిగా మనిషిని చంద్రమండలంలోకి పంపేరన్న వార్త విన్నప్పుడుకూడా వాళ్లంత ఆశ్చర్యపడివుండలేరు.

ఆరోజు హిందూ మతోద్ధరణకోసం కంకణం కట్టుకున్న కొన్ని పత్రికలు “ఒక మహమ్మదీయుడు అమాయక హిందువుపై చేసిన అత్యాచారాన్ని” గురించి తాటికాయంత అక్షరాలతో పతాకశీర్షికల్లో పేర్కొన్నాయి.

పనిపాటూ లేని కొందరు వ్యక్తులకీ వార్త ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. ప్రతీకారం చెయ్యటానికి జట్లు జట్లుగా బయలుదేరేరు. ఆ సంగతి తెలిసి గల్లీలలోని రిక్షావాలాలు, టాక్సీడ్రైవర్లు శత్రుమూక నెదుర్కొనటానికి ముందడుగు వేసేరు. ఇరు పక్షాలవారు చెయ్యీ చెయ్యీ కలిసేరు. ఒకరిపై ఒకరు కలియబడ్డారు. కర్రలతో, బరిసెలతో, బాకులతో ఒకరి బలాన్నొకరు పరీక్షించుకున్నారు. శరీరాలు హూనమైనాయి. మనసులు కలుషితమైనాయి. బుద్ధులు బద్దలైనాయి. ద్వేషం, పగ సెగలు చిమ్మి బుసలు కొట్టసాగాయి.

తమ వ్యక్తిగత విద్వేషాలను తీర్చుకుంటానికి ఇది




చిత్రం— సుధామ (హైదరాబాదు–36)

### క్రౌర్యము

క్రౌర్యము, భయము ఒండొంటితో చేతులు కలుపుతాయి.

—బాల్జాక్

* * *

### అనుమానం

అనుమానించడం అంటే మోసాన్ని ఆహ్వానించడమన్నమాటే!

—వోల్టేర్

### క్షమ

తప్పులు చెయ్యడం మానవుల లక్షణం. క్షమించడం దైవ లక్షణం.

—పోప్

* * *

### ఓరిమి

మహనీయమైన ప్రార్థన ఓరిమి.

—బుద్ధుడు

వాయిదాలమీద ట్రాన్సిస్టర్

రు. 285/- ఖరీదయే ప్రపంచ ప్రసిద్ధమైన నేషనల్ డీలక్స్ 3 బాండ్ల అఖిల ప్రపంచ పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌ను రు. 10/-ల నెలసరి వాయిదాల మీద తెప్పించుకోనండి. ప్రతిపల్లెకు, బస్తీకి పంపవచ్చును. వ్రాయండి.

**IMPEX INDIA (WAP)**
**P.B. 1045, DELHI-6.**

దైవజ్ఞరత్న, విద్యావిశారద
శ్రీ దివాకరుని వెంకటసుబ్బారావు
గారి ఉత్తమ జ్యోతిష గ్రంథములు

1. మహా పురుషాది యోగములు. 2. రాజయోగ ఫలప్రదర్శనము. 3. రాజయోగములు. 4. Benefics and Malefics (రాహు కేతులు). 5. జాతకబలము-ఫలము. 6. ధనయోగ ఫల ప్రదర్శనము. 7. సీత. 8. ఆయుర్భావము. 9. పరాశర హోర — 1 వ భాగము, 10. పరాశర హోర — 2 వ భాగము. వెల 1 కి రు. 5—00 లు. పది గ్రంథముల సేకరించు వారలకు పోస్టేజితో సహా రూ. 45/-లు మాత్రమే.

ఈ గ్రంథములు సర్వ ఋషి ప్రోక్తములగు మూలసూత్ర, అనువాద, అనుభవ ఉదాహరణ జాతకములతో తయారు చేయబడినవి.

ప్రాప్తిస్థానము:—
B-22/3, విజయనగర కాలని, హైదరాబాద్-28

వసంతకాలం వచ్చింది
ఉన్ని గుడ్డలను, శాలువలను
అన్నింటిని
వేసవి వెళ్ళేవరకు ఎత్తిపెట్టటానికి
ముందుగ డ్రైక్లీన్ చెయ్యాలి
పురుగులు కొట్టి చెడిపోకుండా
కాపుదలకు గాలిచొరని పాలిథీన్
ప్యాకింగ్ కావాలనండి.
మా 19 బ్రాంచీలు మిమ్ము సేవించ
సిదంగా ఉన్నాయి.

ఫాషన్స (రిజిష్టర్డ్)
ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స
A.A.

మంచి అవకాశమని భావించి కొందరు పెద్దలు తెరవెనక నిలబడి చేతులూపేరు. దానితో మరింత రెచ్చిపోయేరు జనం. వాళ్ళూ, వీళ్ళూ అనే భేదం లేకుండా, కారణాలతో నిమిత్తం లేకుండా ఒకరి నొకరు కొట్టుకున్నారు, హింసించుకున్నారు, చంపుకున్నారు.

ఈ ఘోరకృత్యాలు అంటువ్యాధిలా మిగతా ప్రదేశాలకు కూడా పాకి క్రమంగా దేశమంతటా వ్యాపించాయి. ఇదంతా ఎక్కడ, ఎందుకు, ఎలా ప్రారంభమయిందన్న ఆలోచనతో ప్రమేయం లేకుండా తమలోని రక్తపిపాసను చల్లార్చుకోసాగేరు రాక్షసప్రవృత్తిగల మానవులు. స్వార్థం, ద్వేషం మానవ హృదయాల్లో తలెత్తనే తలెత్తకూడదు. అవి తలెత్తినవా ఒక వ్యక్తిని, సంస్థను, దేశాన్నే కాదు, సమస్త మానవజాతినీ మారణహోమం చేసితీరతాయి. ఈ సంగతి చరిత్ర పదేపదే చెప్తుతున్నప్పటికీ మానవులలో ఈనాటికి ఇంకా గుర్తింపనేది రాలేదు.

మానవహృదయాల్లో వేళ్ళు పాతుకుపోయిన ఈ ద్వేషం, పగ అంతమవాలంటే మానవజాతి నశించవలసిందే!

దేశమంతా హాహాకారాలతో, ఆక్రందనాలతో దద్దరిల్లిపోతూంది. పిన్నలు, పెద్దలు అంతా "శాంతి, శాంతి" అంటూ ఆక్రోశించసాగేరు. సభలన్నారు, సమావేశాలన్నారు, సామరస్య వాతావరణమన్నారు. ధారాళంగా ఉపన్యాసాలిచ్చేరు. మైకులు బద్దలైనాయి. వేదికలు దద్దరిల్లాయి. రేడియో ఘోషపెట్టాయి. కాని అప్పటికే కావలిసినంత వస్తు నష్టం, ధన నష్టం, ప్రాణనష్టం జరిగిపోయాయి. అంతా అయిపోయింది. సర్వమూ నాశనమయింది.

ద్వేషాగ్నిజ్వాలలు తాత్కాలికంగా ఉపశమించాయి.

*　*　*

హైకోర్టులో ఆనాడే నారయ్య హత్యకేసు విచారణ జరుగుతూంది. తను నారయ్యను చంపాడన్న నిజాన్ని ఋజువు చెయ్యటానికి కంకణం కట్టుకున్న న్యాయమూర్తిని, పబ్లిక్ ప్రాసిక్యూటరును, సాక్షులను, ప్రేక్షకులను అందరినీ ఒక్కసారి కళ్లారా చూసేడు మస్తాన్. ఆపైన వాళ్లందరికీ శ్రమ ఇవ్వకుండా తనంతట తానే నేరాన్ని ఒప్పుకున్నాడు. "ఒక తల్లి రక్తం పంచుకోక పోయినా, ఒక చోట పుట్టి పెరిగిన నేను, నారయ్య ఆటపాటల్లో, కష్టసుఖాల్లో పాలు పంచుకున్నాం. కాని ఆవేశంలో ఒళ్ళు తెలియక వాడిని చంపేసేను. నా నేస్తం, నా కుడిభుజం, నా ప్రాణం అయిన నారయ్య చనిపోయేక, అందునా వాడిని నేనే చంపేనన్న భావం నన్ను బాధిస్తూండగా నేను బ్రతకలేను, బాబూ! వాడితోపాటు నేనుకూడా పోతాను. నన్ను చంపెయ్యండి, బాబూ! నాకు ఉరిశిక్ష విధించండి" అంటూ వలవల ఏడ్చేడు మస్తాన్.

అతనికి ఉరిశిక్ష పడింది.

*　*　*

యుగయుగాలుగా మానవుల అజ్ఞానాన్ని, అహంభావాన్ని, తద్వారా వారు లోనవుతున్న అనర్థాలని చూడటానికి అలవాటుపడిపోయిన అరుణకిరణుడు ఆ నాడుకూడా ఉదయించేడు నిర్లిప్తంగా.

మానవుడి మేధ చాలా మితమైనది. ఒకసమయంలో ఎన్నో కిరాతకకృత్యాలు చేసి మరుక్షణమే వాటి మరిచిపోగల శక్తి ఈ మానవ మేధకే లేకపోతే లోక గతి ఏనాడో ఆగిపోయేది.

అంతటి వినాశనం జరిగి కొద్దిరోజులే అయినప్పటికీ నిన్న మొన్న ప్రజ్వరిల్లిన ద్వేషాగ్నుల తాలూకు ధూమతతులింకా ఎదురుమదురుగా కానవస్తున్నప్పటికీ, భాగ్యనగర ప్రజల దైనందిన జీవితం మాత్రం ప్రశాంతంగా సాగిపోతూంది. అన్ని బాటలమీద ప్రజలు వస్తూ పోతూనే ఉన్నారు పరుగులుపెడుతూ.

ఆ రోజే స్కూళ్ళు తెరిచేరు. కొత్త క్లాసులోకి వచ్చిన యాదయ్య ఎక్సర్‌సైజు బుక్కు, పెన్ను పట్టుకుని అలవాటు ప్రకారం ఇస్మాయిల్ ఇంటివైపుగా అడుగులు వేస్తున్నవాడల్లా హఠాత్తుగా ఆగిపోయేడు ఏదో గుర్తుకి వచ్చినట్టు. అదే సమయానికి ఇస్మాయిల్‌కూడా అటువైపునుండి వస్తున్నాడు. క్రమంగా ఇస్మాయిల్ అతనికి దగ్గరౌతున్నాడు. ఇద్దరిమధ్యా రెండడుగుల దూరముందనగా ఆగిపోయేడు ఇస్మాయిల్.

ఇద్దరూ ఒకరి కళ్లల్లోకి ఒకరు చూసుకున్నారు. ఇస్మాయిల్ కళ్ళు కన్నీటితో తడిసి బరువుగా ఉన్నాయి. యాదయ్యను చూస్తూనే "మా బాబుకూడా చచ్చిపోయేడురా, యాదయ్యా!" అంటూ భోరున ఏడ్చేడు ఇస్మాయిల్.

యాదయ్య కళ్ళలోకూడా నీళ్ళు తిరిగాయి. ఇస్మాయిల్ దగ్గరికి వెళ్ళి అతని భుజంమీద చెయ్యి వేసి స్నేహపూర్వకంగా నిమిరేడు. "ఏడవకు, ఇస్మాయిల్, మన బాబులు చాలా పెద్ద పొరపాటే చేసేరు. చిన్నప్పటినుండీ కలిసిమెలిసి జీవించినప్పటికి ఆఖరి క్షణాల్లో ఆవేశానికి లోనై చాలా అసహ్యంగా ప్రవర్తించేరు. అందుకే వాళ్ళ జీవితాలుకూడా అంత ఘోరంగా అంతమైనాయి. కనీసం మనమైనా మన తండ్రులు చేసిన తప్పులు చెయ్యకుండా అన్నదమ్ముల్లా కలిసి జీవిద్దాంరా, ఇస్మాయిల్" అన్నాడు.

మరుక్షణమే ఏడుస్తూ వాళ్లిద్దరూ ఒకరి నొకరు కౌగలించుకున్నారు.

మనుషుల మనసులు ఎంత నిశ్చలమైనవో నిర్ణయించేది కాలమే! నిన్నటి నిజాలు, నేటి నిర్ణయాలే రేపటి చరిత్రకు రూపకల్పన చేస్తాయి. ఆ క్షణంలో ఆ బాలు రిరువురి హృదయాల్లోనూ నిలిచి వెలిగిన స్నేహభావం యుగయుగాల శాశ్వతత్వాన్ని పొందాలని ఆశీర్వదిస్తూ సూర్యభగవానుడు చిన్నగా నిట్టూర్చేడు—ఎందుకో! ★

చిత్రం— పి. సాంబశివరావు (గుంటూరు-2)

